


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 20-08-2025 పేజీలు : 9


వరంగల్ ఆగస్టు 19 :

వానాకాలం సీజన్‌లో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండగా, రెండు వారాల కిత్రం వరిని సాగుచేయాలా? వద్దా? అనే సందిగ్ధంలో ఉన్న రైతులు పంటల సాగుపై ఆశలు పెంచుకున్నారు. దీంతో వారం రోజులుగా వరి నాట్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎరువుల వినియోగం ఒక్కసారిగా పెరిగింది. ప్రధానంగా యూరియా వినియోగం పెరగ్గా, రాష్ట్రానికి కేంద్రం కోటా కేటాయింపు తగ్గిందన్న వార్తల నేపథ్యంలో రైతుల్లో ఆందోళన నెలకొంది. దీంతో క్షేత్రస్థాయిలో ఎరువుల నిల్వలను ఆరా తీయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయికి కదిలారు. జిల్లాలోని 17మండలాల్లో వానాకాలం సీజన్‌లో 4.60లక్ష ల ఎకరాల్లో రైతులు పలు రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల విక్రయాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచేందుకు చర్యలు తీసుకుంది. వారం రోజులుగా జిల్లాలో ఎరువులు, విత్తనాల విక్రయాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం డీఏపీ, యూరియాతో పాటు మరికొన్ని కాంప్లెక్స్ ఎరువుల వాడకం అధికంగా ఉంటుంది. పలు జిల్లాల్లో యూరియా కోసం బారులు తీరుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.




# ఎరువుల నిల్వలపై ఆరా

- 40 బస్తాల కంటే అధికంగా ఎవరు కొనుగోలు చేశారు ?

- వివరాలు సేకరిస్తున్న అధికారులు

# సాండ్ బజార్‌లో తక్కువ ధరలో ఇసుక



- సాండ్ బజార్ తో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రయోజనం
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):

మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు.

మిగతా 8లో...



# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే

మిగతా 7లో...

# ఆయువుకు ఆరోగ్యశ్రీ రక్ష

**చిట్యాల( ప్రజా జ్యోతి )ఆగస్టు19:** తెల్ల రేషన్ కార్డు కలిగి దారిద్ర్య రేఖకు దిగువన గల కుటుంబాలకు పేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలు ఇతర వైద్య చికిత్సలు ఉచితంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్ ఎండి జనరల్ మెడిసిన్ ఉమ్మడి వరంగల్ జిల్లా డిస్ట్రిక్ట్ మేనేజర్ పి విక్రమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం వెంకట్రావుపల్లి (సి) గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగితే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆపరేషన్ చేయించుకున్న రోగిని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ అధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య మిత్ర గుర్రపు రాజమౌళి మంగళవారం పేషంటు రంపిస లింగాభాయి 84 వృద్ధురాలు ప్రమాదవశాత్తు ఈనెల 10న తమ ఇంటి సమీపంలో కాలుజారి కింద పడగా ఆమెకు ఎడమ కాలు విరిగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను పరకాల పట్టణంలోని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పటల్ ఐనా సుశ్రుత హాస్పిటల్ కి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి తెల్ల రేషన్ కార్డు ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆమెకు ఉచితంగా ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా పేషంట్ లింగాభాయి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం నా ప్రాణాలను కాపాడిందని ఆపరేషన్ కోసం హాస్పటల్ వారు ఇలాంటి డబ్బులు వసూలు చేయకుండా ఉచితంగా ఆపరేషన్ చేసి నాణ్యమైన వైద్యం అందించి ఉచిత భోజనం వసతి రవాణా చార్జీలు మెడిసిన్ అందించి తనను ఇంటికి చేర్పించారని ఆమె తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం లేకపోతే తన కుటుంబం అప్పుల పాలు అయ్యేదని ఇబ్బందులు పడే వారమని ఆమె అన్నారు. నా ప్రాణాలను కాపాడిన రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్ ఎండి జనరల్ మెడిసిన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి విక్రమ్ టీం లీడర్ యామంకి అనిల్ సుశ్రుత హాస్పిటల్ వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**-బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్..**

**బయ్యారం,ఆగస్టు19.ప్రజాజ్యోతి:**బంగాళాఖాతంలోఏర్పడ్డ వాయుగుండం ప్రభావం మూలంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ప్రభావం మూలంగా నీటితో నుండి చెరువులు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న కారణంగా బయ్యారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రజలను కోరారు. వర్షాలు ప్రభావం మూలంగా ఎక్కడ చూసినా నీటితో దర్శనమిస్తుండటంతో ప్రజలు ముఖ్యమైన పనులు ఉంటే తప్ప ఈ నాలుగు రోజులు ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ప్రజలను కోరారు.పొలాల్లో,ఇళ్ల వద్ద,ఉన్న విద్యుత్ స్తంభాలు సైతం వర్షాలకు తడిసి ఉండటం వలన వాటి కూడా తాగకుండా దూరంగా ఉండాలని, వర్షాల వల్ల స్తంభాలకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉన్న కారణంగా వీటిని తాకితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తుమ్మల శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. గోడలు తడిసి విద్యుత్తు స్విచ్ బోర్డులో కరెంటు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్న దృష్ట్యా వీటి విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు.వర్షాలు వల్ల పిడుగులు పడే అవకాశాలు ఉన్న దృష్ట్యా చెట్లు వద్దకు బయట ప్రదేశాల్లో తిరగవద్దని సూచించారు.వర్షాల కారణంగా ఇబ్బందులు గురైన ప్రజలకు బీజేపీ కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని కార్యకర్తలకు సూచించారు.వర్షాలు కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం ప్రయాణాలు విరమించుకోవాలని, అత్యవసర అనుకుంటే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు.తల్లిదండ్రులు చిన్నపిల్లలను సైతం ఇళ్లల్లో నుంచి బయటకు పంప వద్దని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి బయట పడవచ్చు అని ఆయన కోరుతున్నారు.



# రేగొండ నూతన ఎస్సైగా కే రాజేష్ బాధ్యతలు

**భూపాల్ పల్లి విఆర్ కు బదిలీ అయిన సందీప్ కుమార్**

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 19:** రేగొండ మండల నూతన ఎస్సైగా కే రాజేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన సందీప్ కుమార్ భూపాల్ పల్లి వి ఆర్ కు బదిలీ అయ్యారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐగా విధులు నిర్వహించిన కే రాజేష్ బదిలీపై రేగొండకు వచ్చారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశాల మేరకు మంగళవారం రేగొండలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పనిచేస్తానని అన్నారు,ప్రజలు తనకు సహకరించాలని కోరారు, నేరాల నియంత్రణలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.




# కమ్యూనిస్టుల జీవితాలు భావితరాలకు ఆదర్శం

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**తొర్రూరు, ఆగస్ట్ 19 ( ప్రజా జ్యోతి ):** దేశంలో కమ్యూనిస్టుల జీవితాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గుర్తూరు గ్రామంలో పెరుమాండ్ల పిచ్చమ్మ సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమర జీవీ కామ్రేడ్ పెరుమాళ్ళ జగన్నాదం, పిచ్చమ్మ జీవితాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆనాడు మానుకోట ప్రాంతంలో భూస్వామ్య గుండాలు సాగించిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడిన కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ జగన్నాధం సాగించిన పోరాటలను ఓరవలేని భూస్వాములు అతివాద , నక్సలైట్ గుండాలు అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది. జగన్నాధంకు అండగా నిలిచినా కామ్రేడ్ పిచ్చమ్మ చనిపోయే వరకు ఎర్రజెండా ముద్దు బిడ్డగా నిలిచారు. నేటి ప్రభుత్వాలు ప్రజల బాగోగులు చూడకుండా వాళ్ళ బలహీనతలను ఆసరా చేసుకుని పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 75 సంవత్సరాలగా పాలించిన పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు ఈ సందర్భంగా గుర్తు్ను చేశారు ఎప్పటికైనా పేద బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులేఅని రాష్ట్రంలో గాని దేశంలో గాని , కమ్యూనిజమే అజేయమని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాఖుబ్, సోమిరెడ్డి మార్క, సాంబయ్య, ఉమ్మగాని యాకయ , గుడ్డేటి సాయి మల్లు,కొత్త వెంకట్రెడ్డి, జమ్ముల శీను, గజ్జి రామ్మూర్తి, యాకన్న, సారయ్య, సత్యం, బొల్లం మమత, దొమ్మాటి సోమయ్య, క్రాంతి, ప్రమీల, యాకయ్య వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు, తిలక్ బాబు, లెనిన్ బాబు, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# మహా ధర్నాను విజయవంతం చేయండి

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 19):** పి అర్ టి యు టి ఎస్ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం రోజున తలపెట్టిన మహా ధర్నాను విజవంతం చేయాలనిపి ఆర్ టి యు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో పి అర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు పోలు నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1 నుండి సిపిఎస్ అమల్లోకి వచ్చిందని,పాత పెన్షన్ ను రద్దు చేసి కొత్తగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అమలులోకి వచ్చిన రోజును చీకటి దినంగా పేర్కొంటూ, పెన్షన్ లేనటువంటి వెట్టి చాకిరి విధానానికి వ్యతిరేకంగా పిఆర్టియు టీఎస్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ కేంద్రంగా మహా ధర్నాను చేపట్టినట్లు తెలిపారు. మన రాష్ట్రంలో ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలవడం వలన ఎందరో ఉద్యోగ ఉపాధ్యాయులు 30 సంవత్సరాల కాలం ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలు అందించినా, కనీసం ప్రభుత్వాలు ఇచ్చే ఆసరా పెన్షన్ కంటే కూడా తక్కువ పెన్షన్ తీసుకుంటు చాలీచాలని పెన్షన్ తో బతకాల్సిన దుస్థితి సిపిఎస్ వల్ల ఏర్పడిందని, ఇటువంటి సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని గత 21 సంవత్సరాలుగా ఎన్నో రూపాలలో ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వారి మేనిఫెస్టోలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలని కోరుతూ పి ఆర్ టి యు రాష్ట్ర సంఘం పిఆర్టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చేలా,అధిక సంఖ్యలో ఈ మహా ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ,ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పింగిలి విజయ పాల్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి కుమారస్వామి, మండల కార్యదర్శి చంద్రయ్య,రాజయ్య,సురేందర్,భాగ్యశ్రీ,విజయభాస్కర్,లలిత కళ్యాణి,పద్మ, శ్రీకళలతోపాటు తదితర ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రైతులకు నానో యూరియ పై అవగహనా





**టేకుమట్ల ఆగస్టు 19 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రంలో రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఎం.కళ్యాణి రైతులకు నానో యూరియా పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా జిల్లా వ్యవసాయ అధికారి బాపురావు హాజరై వారు మాట్లాడుతూ రైతులు నానో యూరియ ద్రవ రూపంలో ఉండి మొక్కలకు తక్కువ మోతాదులో అవసరమైన నత్రజనిని సమర్థవంతంగా అందిస్తుందని నానో యూరియా500మీ.లీ.బాటిల్ రూపంలో రైతులకుఅందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు నానో యూరియ ను ఏదైనా పురుగు మందులో కలిపి పిచికారి చేసుకోవచ్చన్నారు.యూరియా బస్తాలు వాడడం వల్ల భూసారం తగ్గుతుంది నత్రజని లీచింగ్ వల్ల మట్టి నీటి కాలుష్యం ఏర్పడుతుంది.నానో యూరియా వల్ల నత్రజని లీచింగ్ తగ్గి మట్టినీటి కాలుష్యం తగ్గుతుంది అని అన్నారు.అదేవిధంగా మండలంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా స్టాక్ నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు.ప్రస్తుతంధపాల వారిగా యూరియను అందించడం జరుగుతుంది.డీలర్లు కృత్రిమ యూరియ సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పెరిక వేడులో ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**రాయపర్తి ఆగస్టు 19 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లారాయపర్తి మండలం పేర్కవేడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అకస్మికంగా సందర్శించారు. ఒక్కో ఇంటిని ప్రత్యేకంగా పరిశీలించి అధికారులకు తగు సలహా సూచనలు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధి దారులను కోరారు.మండల అధికారులు ఎంపీడీఓ కిషన్, ఇందిరమ్మ హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అతిథి ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**బయ్యారం, ఆగస్టు 19. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గలకేజీబీవీ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ సిఆర్టి ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుట కొరకు ఖాళీ కలదు. మహబూబాబాద్ జిల్లాలో గల ఆసక్తి గల మహిళా అభ్యర్థులుకేజీబీవీ బయ్యారం నందు ఆగస్టు 21 తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు దరఖాస్తులు అందచేయవలసిందిగా కోరడమైనది.అర్హతలు: మహబూబాబాద్ జిల్లా నివాసి అయి ఉండాలి.డిగ్రీ బి.ఏ లో ఇంగ్లీష్ మెయిన్ సబ్జెక్ట్ కలిగి ఉండవలెను.(లేదా) ఎం.ఏ ఇంగ్లీష్, బి.ఎడ్ లో మెథడాలజీ ఇంగ్లీష్ తప్పనిసరిగా కలిగి ఉండవలెను.

కేజీబీవీ నియమావళి ప్రకారం,రొటేషన్ పద్ధతిలో నైట్ డ్యూటీ చేయవలసి ఉంటుంది.

నెలకు జీతం 18,000 వేలు.ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా మండల విద్యాశాఖాధికారి దేవేంద్ర చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఆశ వర్కర్ల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

**- ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించానన్న ఆశా వర్కర్లు**



**పర్వతగిరి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ ఆదేశాల మేరకు పర్వతగిరి మండల ఆశ వర్కర్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్ కి పెండింగ్ పారితోషకాలు వెంటనే చెల్లించాలి. పెండింగ్ డిమాండ్స్ ఫిక్స్ వెతనం 18000 వేలు తదితర సమస్యలు పరిష్కారం చెయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అగష్టు 19 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నాలు నిర్వహించి మెడికల్ అధికారులకు వినతి పత్రం అందించారు. ఆగష్టు 25 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహిహించి కలెక్టర్లకు వినతి పత్రం అందించాలి. సెప్టెంబర్ 1న ఛలో హైదారాబాద్ ఉంటుంది అన్ని జిల్లాల్లో పని చేస్తున్న ఆశాలను సంసిద్ధం చేయాలి చేయాలి అని తెలంగాణ ఆశ వర్కర్లు యూనియన్ ఆదేశించారు. ఈ సందర్భంగా జులై నెల పారితోషకం వెంటనే చెల్లించాలి. ఫిక్స్ వెతనం 18000/- వేలు ఇవ్వాలి. హచ్ కార్డులు ఇవ్వాలి. పిఎఫ్ – ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. ప్రతి నెల జీతం 5 తారికు లోపు పడే విదంగా చూడాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు స్వప్న,మమత, రమ, శోభరాణి, ప్రశాంతి, సునిత, సుజాత, సుజిత, శ్రీలత ,రజిత, కోమల, సునిత మమత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ మెహమూద్

### తల్లిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ఆగస్టు 19 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు%�d% రాయపర్తి పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమ్మద్ తల్లి రోజాబి ,గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోని,మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్యమండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్రా మల్లయ్యరాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ప్లిడర్ సుధాకర్ ను సత్కరించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి డబ్బేట రమేష్



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 19:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని తన నివాసంలో గవర్నమెంట్ ప్లిడర్ గా నియమించబడిన బోట్ల సుధాకర్ ని మర్యాదపూర్వకంగా టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి డబ్బేట రమేష్ ఆధ్వర్యంలో కలిసి షాల్వతో సత్కారంచడం జరిగింది.ఈ సందర్భంగా డబ్బేటా రమేష్ మాట్లాడుతు సుధాకర్ దళిత జాతిలో పుట్టి పెరిగినందుకు,ఆ జాతికి వన్నెతెచ్చినందుకు గర్విస్తున్నామని అన్నారు. అంతేకాకుండ భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. దళితులను గిరిజనులను గుర్తించి వారికి సముచితస్థానం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నత్తి కార్నల్, రాజేష్ ఖన్నా, గంజి లక్ష్మణ్, కొలేపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బురుదమయంగా మారిన రోడ్డుపై నాట్లు వేసిన గ్రామస్థులు

**గోరి కొత్తపల్లి ప్రతినిధి ఆగస్టు 19 ప్రజాజ్యోతి:** రోడ్డు నిర్మాణం జరపాలంటూ రోడ్డు పై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో చోటు చేసుకుంది.మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామం నుండి వెంకటేశ్వర్లు పల్లి కి వెళ్లు ప్రధాన రహదారి గత కొన్ని సంవత్సరాలుగా ధ్వంసం అయ్యి దుర్భరంగా మారిందని ఎన్ని సార్లు ప్రజా ప్రతినిధులకు,అధికారులకు రోడ్డు మరమ్మత్తులు చేయాలని విన్నవించిన పట్టించుకోవడం లేదని గత వారం రోజులనుండి కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డు బురదమయంగా మారి రైతులకు ,విద్యార్థులకు,ప్రయాణికులకు,ఇబ్బందికరంగా మారిందని,ప్రమాదాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని రోడ్డు పై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.



# "ఏకశిలా పురుషుల పొదుపు సంఘం"..కుంటపల్లి బీమా నగదు అందజేత..!

## -నిరుపేదలకు పొదుపు ఒక వరం..

### పొదుపు సంఘం అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి

**సంగెం,ఆగస్టు19(ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార(పరిమిత)సంఘంలోని సభ్యులుగా ఉన్న జున్న రమేష్ యాదవ్ రాగిరి రాజేందర్ గౌడుగు హనుమంతు అప్పె నాగేశ్వరప్రసాద్ శర్మ రావుల వెంకటేశ్వర్లు,ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే కాగా..జున్న రమేష్ నామిని భార్య జున్న సరిత కు రూ.82704,రాగిరి రాజేందర్ నామిని భార్య రాగిరి సరితకి రూ.83547,గౌడుగు హనుమంత్ భార్య గౌడుగు ఉమాకి రూ.81812, అప్పె నాగేశ్వర ప్రసాద్ శర్మ భార్య అప్పెఉషారాణికి రూ.104162,రావుల వెంకటేశ్వర్లు భార్య రావుల రాధికకి రూ.82847,అభయ నిధి ఇన్సూరెన్స్ తో పాటు ఒక్కటి క్లైమ్,రెండు క్లైమ్,బోనస్,పొదుపు డబ్బులు ఐదుగురికి కలిపి మొత్తం,ఇన్సూరెన్స్ నాలుగు లక్షల 35 వేల 72 రూపాయలను సంఘ కార్యాలయంలో మంగళవారం రోజున ఆర్థిక చేయూత డబ్బులు మృతుల కుటుంబాలకు అధ్యక్షుడు కాగితాల జగన్నాథ చారి బీమా నగదు అందజేశారు.ఈ



కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాగితాల జగన్నాథచారి,ఉపాధ్యక్షులు చిర్ర మొగిలి,డైరెక్టర్లు చిర్ర ప్రకాష్ చిర్ర చంద్రకాంత్,చింతకుల సురేందర్,మాచపత్రి వీరభద్రయ్య,చిర్ర స్వరాజ్,రావుల శ్రీనివాస్,మెట్టి పెల్లి బాబు,రావుల రమేష్,చిర్ర నరేష్,చిర్రరాజు,సంఘ గణకుడు కూచన కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**తొర్రూరు, ఆగస్ట్ 19 ( ప్రజా జ్యోతి ):** చరిత్రలో నిలిచిపోయే ఫోటోలను సమాజానికి అందిస్తున్న ఫోటోగ్రాఫర్ల ను ప్రభుత్వం ఆదుకోవాలని తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు సూర్నం రామ నర్సయ్య, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి, క్లబ్ ఆఫ్ సేవా తరుణి జోన్ చైర్ పర్సన్ వజినపల్లి దీప అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు,లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్లను శాలువులతో ఘనంగా సత్కరించారు. మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ దాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అసోసియేషన్ జెండాను మండల అధ్యక్షులు మెరుగు కరుణాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల పదాల్లో చెప్పలేని విషయాన్ని ఒక చిత్రంతో చెప్పవచ్చుని, చిత్రానిది విశ్వభాష అని పేర్కొన్నారు. పాత గుర్తులను నెమరు వేసుకునే అవకాశం ఫోటోలకే సొంతమని తెలిపారు. ఆర్థికంగా చితికిన ఫోటో, వీడియో గ్రాఫర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రఫీ సేవలు మరువలేనివని సమాజంలో జరిగే అన్ని రకాల కార్యక్రమాలను బంధించి



చాలామంది జీవితాల్లో మరిచిపోలేని జ్ఞాపకాలను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర చారి, కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సాయి, సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చిదిరాల నవీన్, క్లబ్ కార్యదర్శి ముదుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజనాపల్లి శ్రీనివాస్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు గోపాల్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, సేవా తరుణి కార్యదర్శి లయన్ కూన పద్మావతి, లయన్ కుమార్ రెడ్డి లయన్ విజయ, లయన్ విమల, లయన్ వరలక్ష్మి, లయన్స్ ప్రతినిధులు, ఫోటోగ్రఫీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మరిపెడ,ఆగస్టు19(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బొత్తల తండాలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో పల్లె దవాఖాన డాక్టర్ స్వామి పాల్గొని సుమారు 150 మంది రోగులకు పరీక్షలు చేశారు.అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పగటిపూట దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్, చికెన్ గునియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలల్లో నీరు నిల్వ ఉండకుండా




చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వ్యాధులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణ,జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహకోఆర్డినేటర్జుజ్జూరిఉపేంద్ర,సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,పెద్ద లు,యూత్ సభ్యులు,గ్రూపు సభ్యు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం మాజీ ఎంపిటీసీ కుటుంబాన్ని పరామర్శించిన నిమ్మగడ్డ



**సంగెం,ఆగస్టు19(ప్రజాజ్యోతి):** సంగెం గ్రామ మాజీ ఎంపిటీసీ సహకార సంఘం డైరెక్టర్ పులి వీరస్వామి తల్లి పులి వరమ్మ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే..కాగా మంగళవారం రోజున వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకుడు నిమ్మగడ్డవెంకటేశ్వర్లువారికుటుంబసభ్యులనుపరామర్శించారు.అనంతరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు..పరామర్శించిన వారిలోమండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి,మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ పద్మ శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,మాజీ సర్పంచ్ గుండేటి బాబు,మాజీ ఎంపీపీ బాలకిషన్,మాజీ సర్పంచ్ పూజారి గోవర్ధన్ గౌడ్,యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మాల శంకర్,మునుకుంట్ల చందూ,బందెల రమేశ్ బాబు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుక

**వెంకటాపురం,ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో 186 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మంగళవారం వెంకటాపురం,వాజేడు రెండు మండలాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు స్థానిక సంగీత ఫోటో స్టూడియోలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ దాగ్యూరే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెండు మండలాల అధ్యక్షులు చంద్రకళ మాట్లాడుతూ..లూయిస్ దాగ్యూరే అభివృద్ధి చేసిన ఫోటోగ్రాఫిక్ ప్రక్రియ అయిన దాగ్యూరోటైప్ ఆవిష్కరణ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు19న ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటారని తెలియజేశారు.ఫోటోగ్రఫీ అనేది ఒక అందమైన జ్ఞాపకం ప్రకృతిలోని అందమైన,ఆహ్లాదకరమైన ప్రదేశాలతో పాటు మనుషులు తమను తాము ఫోటోగ్రఫీలో చూసుకుని గడిచిపోయిన తిరిగిరాని మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనంద పరవశలై మురిసిపోతుంటారనిఅన్నారు.అదేగాకఫోటోగ్రఫీ వ్యక్తీకరణ,కమ్యూనికేషన్,డాక్యుమెంటేషన్ వంటి శక్తివంతమైన మాధ్యమంగా అద్భుతంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాగం సాంబశివరావు,కుప్ప సాంబశివరావు,వంకాయల రాము,పాలెం సతీష్,చిట్యాల రవీందర్,రంజిత్,కిషోర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# భూక్య వెంకన్నను పరామర్శించిన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి



**సంగెం,ఆగస్టు19(ప్రజాజ్యోతి):** మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు భూక్య వెంకన్న వరంగల్ హాస్పిటల్లో అప్పెండిక్స్ శస్త్రచికిత్స చేయించుకోవడంతో మంగళవారం రోజున బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పరామర్శించి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముల్క ప్రసాద్,మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీదార్,గోనె ముకుందం,పోలబోయిన పైడి,హనుమకొండ యాకూబ్,నీరటి రాజు,కాగితాల సాయికుమార్ పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ చేసి,కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-యూరియాకు బదులు నానో యూరియాను వాడండ**

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు**



**బయ్యారం,,ఆగస్టు 19. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం బయ్యారం మండలంలోని ఎరువులు,పురుగు మందులు షాపు యాజమానులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో యూరియా అమ్మకాలు,కొనుట,ఇతర విషయంలో ఎరువులు షాపుల యాజమాన్యం యూరియా అధిక ధరకు విక్రయించిన వారిపై తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఎరువులు,పురుగు మందుల షాపు యాజమానులు,సోసైటీ కీ సంబందించిన వాళ్ళు ప్రతి రోజు తప్పనిసరిగా షాపులోని స్టాక్ కు సంబంధిత క్లోసింగ్ బ్యాలెన్స్, ముగింపు నిల్వ వివరాలు పంపించాలని,యూరియా అమ్మకాలు చేసిన విషయంలో రైతులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా అమ్మకూడదు.నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.యూరియావాడకంలోమెలకువలుపాటించాలి.యూరియా అమ్మకంలో తప్పని సరిగా బయోమెట్రిక్ పద్ధతిలోనే జరగాలని,మండలరైతులకుమాత్రమేఅమ్మకాలుజరపాలి.యూరియా స్టాక్ (నిల్వలు) ఉన్న ప్రతి యాజమాని అమ్మకాలు జరపాలి,అధిక ధరలకు యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రవి కుమార్,ఫెర్టిలైజర్ సంఘ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,మండల ఎరువులు,పురుగుమందులు షాపుల యజమానులు, సొసైటీ సిఈఓ,తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలలో మంత్రి కొండ సురేఖ పుట్టినరోజు వేడుకలు

**- అయ్యప్ప సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓబీసీ స్టేట్ కోఆర్డినేటర్ మడిపల్లి కృష్ణ**



**వరంగల్ సిటీ, ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మరియు అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ జన్మదినం పురస్కరించుకొని కొండ దంపతుల వీరాభిమాని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ స్టేట్ కో ఆర్డినేటర్ మడిపల్లి కృష్ణ గౌడ్ మంగళవారం శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ వేద పండితులచే అర్చన అభిషేకలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు కొండా దంపతులకు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు.

రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి మా ప్రియ నేత కొండా మురళి ఎమ్మెల్సీ పదవి రావాలని స్వామివారిని వేడుకున్నట్లు మడిపల్లి కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

# పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా సురేఖ

**- వరంగల్ కాంగ్రెస్ మహిళా సిటీ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీ గౌడ్ దంపతులు**


**- ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు**



**వరంగల్ సిటీ, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** నిరుపేదల బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకై జన్మించిన కారణజన్మురాలు మంత్రి కొండా సురేఖ అని వరంగల్ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళీ గౌడ్ దంపతులు అన్నారు. మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఖిల్లా వరంగల్ కోటలోని వాకింగ్ గ్రౌండ్ లో సిటీ మహిళా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారగోని స్వప్న మురళీ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం కొండా సురేఖ అని, పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించి నిరుపేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమిస్తున్న శ్రామికురాలు అని కొనియాడారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమవుతూ పేదల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటుందని, ప్రజా ప్రభుత్వంలో చేపట్టే సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు అందించడంలో ఆమె పాత్ర ఎనలేనిదన్నారు. కొండా అంటే ఒక భరోసా అని, ఒక బాధ్యతని, ఒక ధైర్యమని వారి ఇంటి గడపను తట్టే లక్షలాదిమంది ప్రజలకు తెలుసన్నారు. కొండా సురేఖ అంటే పేద ప్రజల పెన్నిధి అని నారగోని స్వప్న మురళీ గౌడ్ దంపతులు అన్నారు. కొండా సురేఖ ఆ తిరుమల వెంకన్న ఆశీస్సులతో, ఆ అపర భద్రకాళి దీవెనలతో, తన భర్త కొండా మురళీధర్ రావు చల్లని నీడలో ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ మరింత ఉన్నతమైన స్థానంలో నిలబడాలని, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కొండా సురేఖ ఇంకా మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం చెందిన మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ ఉద్యోగి బదిలీ

**కాళేశ్వరం, ఆగస్టు 19, ప్రజా జ్యోతిః** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాలేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పలు ఆరోపణలు వచ్చిన అధికారిపై బదిలీ వేటు పడింది. ఆలయ ఉద్యోగి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి. సహాయ కమిషనర్ సునీత. ఇటీవల విచారణ చేపట్టే విషయం విధితమే కాగా మంగళవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు కాలేశ్వరం ఆలయంలో పనిచేస్తున్న సూపరిండెంట్ శ్రీనివాసును మంచిర్యాల జిల్లా గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంకు బదిలీ చేశారు. అలాగే అక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కే చంద్రశేఖర్ ను కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానానికి డిప్యూటేషన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




# లీగల్ సెల్ ఆధ్వర్యంలో మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా బార్ అసోసియేషన్ హాల్ లో కేక్ కట్ చేసి స్వీట్లను పంచారు. అనంతరం శమంతల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి కొండ సురేఖ ఆయురారోగ్యాలతో ఉండాలని, వరంగల్ తూర్పు నియోజకవర్గం, తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ కన్వీనర్ కొక్కొండ రమేష్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు నిమ్మని శేఖర్ రావు, ముదసిర్ అహ్మద్ కయ్యుం, దయాన్ శ్రీనివాసన్, కే అంబరీష్ రావు, వెంకట రమణ తో పాటు న్యాయవాదులు మహేందర్, కృష్ణ, రఘుపతీ, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# కొండ యువసేన ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**నగరంలోని దేశాయిపేటలోని సీకేఎం కాలేజీ వద్ద కొండా యువసేన అధ్యక్షుడు, వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల వినోద్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అనంతరం పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలిగేట్ మెంబర్ నల్గొండ రమేష్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తోట హరీష్ పాల్గొని కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకురాలు కొండ సురేఖ మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి గిరి గిరి పుష్ప, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి, 21,38,41డివిజన్ ప్రెసిడెంట్స్ కొమ్ముల సందీప్, మంద సన్నీ, నలుగుంటి బొబ్బిలి, వరంగల్ ఈస్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండి హుస్సేన్, 20 వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేట్ గుర్రాల సాయి, నాయకులు ఇనుగాల బాబు, నీలం మధు, నాగోతు మురళి, కుసుమ మురళి, మురుపట్ల సాయి, కొమ్ముల ప్రదీప్, ఎండి పాషా,ఎండి సర్వర్, సునీల్, ఎండి నవాజ్, శరత్, శ్రీధర్, చంటి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**-పలు సూచనలు చేసిన బయ్యారం విద్యుత్ శాఖ ఏఈ సుమన్**



**బయ్యారం,ఆగస్టు 19. ప్రజా జ్యోతి:** బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలకు సంబంధించి విద్యుత్ వినియోగదారులు, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు.తడి బట్టలు,తడి చేతులతో విద్యుత్ తీగలు,స్విచ్ లు తాకవద్దు. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు,ఇతర పరికరాలను ముట్టుకోకండి.తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకండి.ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడండి.. ఇండ్లలో బట్టలు ఆరవేసే జె వైర్ దండెము/వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సు లేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. వర్షంలో తెగి పడిన తీగలపై చెట్లు పడివున్నా,వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు.. ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి.వర్షము నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర ఆడకూడదు. ఇంటిలోకి వచ్చే లైన్ సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోండి. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు. తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్ కీ సమాచారం ఇవ్వండి. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి, నాణ్యమైన ప్లగ్గలు, సెల్ ఫోన్ చార్జర్లను వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల, అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు.దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.. రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు సంప్రదించాలని కోరారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**రైతులకు నానో యూరియా పైన అవగాహన కల్పించాలి**

**-మండల ప్రత్యేక అధికారి సురేష్**



**కొత్తగూడ ఆగస్టు 19 ప్రజాజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం కొత్తగూడ మండలంలోని ఎరువులు,పురుగు మందులు షాపు యాజమానులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ సురేష్,మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ అధ్యక్షతన మండల తహశీల్దార్ రాజు,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యూరియా అమ్మకాలు,కొనుట,ఇతర విషయంలో ఎరువుల షాపుల యాజమాన్యం యూరియా అధిక ధరకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎరువుల షాపు యజమానులకు సమావేశంలో తెలిపారు.ఎరువులు,పురుగు మందుల షాపు యాజమానులు,సొసైటీ కీ సంబందించిన వాళ్ళు ప్రతి రోజు తప్పనిసరిగా షాపులోని స్టాక్ కు సంబంధిత క్లోసింగ్ బ్యాలెన్స్, ముగింపు నిల్వ వివరాలు పంపించాలని,యూరియా అమ్మకాలు చేసిన విషయంలో రైతులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా అమ్మకూడదు.నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా వాడకంలో మెలకువలుపాటించాలి.యూరియా అమ్మకంలో తప్పని సరిగా బయోమెట్రిక్ పద్ధతిలోనే జరగాలని,మండల రైతులకు మాత్రమే అమ్మకాలు జరపాలి.యూరియా నిల్వలు ఉన్న ప్రతి యాజమాని అమ్మకాలు జరపాలి,అధిక ధరలకు యూరియా విక్రయించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమంలోమండలం లోని ఎరువులు,పురుగుమందుల షాపుల యజమానులు, సొసైటీ సిఈఓ,తదితరులు పాల్గొన్నారు.

# పశువులను రోడ్లపై వదిలితే చర్యలు

**ఎస్సై తమాషారెడ్డి**



**కాళేశ్వరం. ఆగస్టు 19,ప్రజా జ్యోతి:** పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తప్పవని కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి హెచ్చరించారు . పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపైకి చేరుకోవడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రహదారిపై భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు.పశువులను వదిలేయడం వల్లనానా ఇబ్బందులకు పడుతున్నారని ఎస్సై వివరించారు. పట్టింపు లేకుండా వదిలేస్తున్న పశువుల యజమానులకు నోటీసు ఇచ్చామని ఎస్సై తెలిపారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండ, పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు.

# శ్రీ సాయి నగర్ లో ఉచిత వైద్య శిబిరం




**వరంగల్ సిటీ, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సాయి నగర్ లో స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీ పెద్దలు మెంతుల వెంకటేశ్వర్లు నివాసంలో నిర్వహించిన ఈ శిబిరంలో కాలనీవాసులకు మధుమేహం, రక్తపోటు, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కొమురయ్య, డాక్టర్ మోహన్ సింగ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రమ్య, ఆస్పత్రి సిబ్బంది సుజాత, శ్రీలత, ప్రవీణ్, ఉషారాణి, రాణి, గౌస్ మరియు కాలనీవాసులు మెంతుల వెంకటేశ్వర్లు, బండారి సోమయ్య, బొల్లోజు కృష్ణమూర్తి, అనుమాండ్ల రమేష్, వాసం వినయ్, అంకం వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథని కి మందకృష్ణ రాక


**వికలాంగుల సమస్యలపై పోరు**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పాత్రికేయుల భవనం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా మడిపెల్లి శ్యాంబాబు హాజరై మాట్లాడుతూ ఈనెల 20 వ తేదీన మంథని కి మందకృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోక పోవడంతో వికలాంగులు వృద్ధులు వితంతువులు అధిక సంఖ్యలో మంథని కి వచ్చి సమస్యల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం ఇచ్చిన మాటను పక్కన పెట్టడం చూస్తుంటే వికలాంగులపై చిన్న చూపు ఉన్నదని స్పష్టమవుతుందనీ ఇప్పటికైనా వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులకు 6000 వితంతువులకు చేయుత పింఛన్ వృద్ధులకు ఒంటరి మహిళలకు చేనేత బీడీ గౌడన్న లకు 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా వారి సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పవని వికలాంగులు ఏకతాటిపై వచ్చి ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం అయితరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇన్చార్జులు దుమ్ము వెంకటేశ్వర్లు, రుద్రారపు రామచంద్రం, జిల్లా యువసేన అధ్యక్షులు మంద తిరుపతి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కొమురక్క, మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్, కొలుగురి శ్రీకాంత్, చింతకుంట సాయి, కోడిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన

**బి ఆర్ ఎస్ మండల నాయకులు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 19:**
గణపురం: మండల కేంద్రానికి చెందిన కత్తి నవీన్ గౌడ్ వెడ్స్ శైలజ రిసెప్షన్ వేడుకలకు మంగళ వరం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, కార్తీక్ గౌడ్ ఎండి వాజిత్, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 19:** బుధవారం ఉదయం 9గంటలకు గణపురం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహం యందు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి మహోత్సవం నిర్వహించబడును. కావున గణపురం మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.



## గణపురంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 19:**
ఫోటోగ్రఫీ పితామహుడు ఫోటో కెమెరా టెక్నాలజీని అభివృద్ధి చేసి, ఫోటోగ్రఫీ సాంకేతికతను , కళను ప్రపంచానికి తెలియజేసిన లూయిస్ మాండే డాగురే జన్మదినాన్ని మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు యండి షేక్ మదర్ గౌరవ అధ్యక్షులు మోరె రాజు నాగపురి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ సహాయ కార్యదర్శి లావుడ్య వినోద్ కుమార్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే



**మహాముత్తారం,ఆగస్టు 19. ప్రజాజ్యోతి:**
భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే మంగళవారం మహాముత్తారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించారు. పెగడపల్లి గ్రామ సమీపంలోని పెద్దవాగును మూత్తారం సమీపంలోని అలుగువాగును కాటారం సిఐ నాగార్జున రావు మహా ముత్తారం ఎస్సై మహేందర్ తో కలిసి పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలను చేస్తూ ప్రజలకు సహాయం అందించడానికి ముందుండాలని సూచించారు. మండలంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారికి ప్రభుత్వం తరపున గాని పోలీసు శాఖ నుండి గాని ఎటువంటి సహాయం అయినా వెంటనే అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏదైనా క్లిష్ట పరిస్థితి ఏర్పడినట్లయితే వెంటనే కంట్రోల్ కు తెలియపరచాలని సూచించారు. భూపాల్ పల్లి పోలీస్ హెడ్ క్వార్టర్ నందు పోలీసువారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన రెస్క్యూ టీం అందుబాటులో ఉందని దానిని కూడా సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానన్న

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 19:**
గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి, బుద్దారం గ్రామాలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ముందుగా లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మొగిలి కోమల కొంతకాలంగా అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమల అంతిమ యాత్ర లో పాల్గొని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుద్దారం గ్రామంలో పెరుమాండ్ల మొగిలి, బండి శాంతమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఎల్లవేళలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు

**- ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎన్పిడి సిఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధి విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేవని వివరించారు. కాగా మంగళవారం ములుగు డివిజన్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భాంగా సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని , విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తున్నారని అన్నారు. ఇంటర్ లింకింగ్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు . కన్నాయిగూడెం వరకు ఇంటర్ లింకింగ్ పనులు విస్తరించాలని అన్నారు . మెన్,మెటీరియల్ తో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ఎక్కడా సమస్య తలెత్తిన వెంటనే వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టేటట్లు బ్రేక్ డౌన్ టీంలు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. కొత్తగా నిర్మిస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్లు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులై పని చేస్తున్నారని తెలిపారు . ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే ఎన్పిడిసిఎల్ టోల్ ఫ్రీనెంబర్ 1912 ద్వారా తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎస్ఈ మల్చూర్ నాయక్,ములుగు డిఈ పి.నాగేశ్వరరావు, డిఈ ఎంఆర్టీ %ు% సి.సదా నందం,ఏడిఈ కన్ స్ట్రక్షన్ సందీప్,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా పీ హెచ్ డీ పట్టా అందుకున్న వేముల రమేష్.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):**
ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో పీ హెచ్ డీ పూర్తి చేసిన వేముల.రమేష్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , ఇస్రో చైర్మన్ డాక్టర్.వి.నారాయణన్ చేతుల మీదుగా పీ హెచ్ డీ పట్టా అందుకున్నారు. అనంతరం వేముల రమేష్ మాట్లాడుతూ తను ఈ పట్టా అందుకునేందుకు సహకరించిన గైడ్ డాక్టర్. జీ. శ్రీనివాస్ రావు , తనకు సపోర్ట్ గా నిలిచిన కుటుంబ సభ్యులకు,మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించుకుంటున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్కు తెలియజేశారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన ఇప్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులను ఆలయాలకు తరలిస్తాం

**మున్సిపల్ కమిషనర్ సుష్మ.**

**పరకాల, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):** పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై వదిలేస్తే దోవాలయాలకు తరలించాల్సి ఉంటుందని మున్సిపల్ కమిషనర్ కొదారి సుష్మ హెచ్చరించారు. పశువుల యజమానులు నియంత్రణ లేకుండా వాటిని రోడ్లపై విచ్చలవిడిగా వదిలేస్తూ ఉండడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అందులో భాగంగా ఈనెల 18న రోడ్లపై తిరుగుతున్న పశువులను మున్సిపల్ సిబ్బంది ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ పశువుల యజమానులు ఇప్పటివరకు స్పందించిన దాఖలాలు లేవన్నారు. పశువుల యజమానులు స్వయం పూచికత్తుపై విడిపించుకుపోవాలన్నారు. లేనట్లైతే రెండు రోజులలో పశువులను ఆలయాలకు తరలిస్తామన్నారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై విచ్చలవిడిగా వదిలినట్లయితే చట్టపరమైన చర్యలతో పాటు, వాటి ద్వారా ఏర్పడే ప్రమాదాలకు బాధ్యులను చేయాల్సి ఉంటుందని కమిషనర్ హెచ్చరించారు.




# సాండ్ బజార్ లో తక్కువ ధరలో ఇసుక

**-సాండ్ బజార్ తో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రయోజనం**

**-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):** మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎండిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



# ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఫోటోగ్రాఫర్స్.**

**పరకాల, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):** 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణ అవుట్ డోర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, రూరల్ అధ్యక్షులు కే .కృష్ణ, ప్రధాన కార్యదర్శి బండారి గిరిప్రసాద్, కోశాధికారి గూడెల్లి శివ, ఉపాధ్యక్షులు పసుల బిక్షపతి , ఆకుల వెంకటేష్, క్యాతం రాజు, సుమన్, రమేష్ , సాయికిరణ్ ,వర్ధన్ మొదలగు ఫోటోగ్రాఫర్ పాల్గొన్నారు.



# ఆశా కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించండి

**-యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ**



**భీమదేవరపల్లి: ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** వేతనంతో కూడిన సెలవులు కావాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర , ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రుల ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. నెల నెల జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం 18,000 రూపాయలతో పాటు తాము డిమాండ్ చేసిన ఒక్క డిమాండ్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు నెరవేర్చలేదని ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ తెలిపారు. అటు ప్రభుత్వ ఉద్యోగులుగా, ఇటు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా తమను గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న కొన్ని పథకాలకు గ్రామాలలో ఆశా కార్యకర్తలు అనర్హులని పక్కన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎవరికి చెల్లించలేదని వాపోయారు. ములుగు జిల్లాలో వరదలో కొట్టుకుపోయి చనిపోయిన ఆశ కార్యకర్త కుటుంబానికి ఇంతవరకు ఎలాంటి సహాయం కూడా అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటుతున్న తమకు ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

# లయన్స్ సేవలు విస్తరించాలి- డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా



**హసన్‌పర్తి, ఆగస్టు-19(ప్రజాజ్యోతి):**
లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి 19వ ప్రమాణ స్వీకార కార్యక్రమం మండల కేంద్రంలోని ఒక వేదికలో ఘనంగా జరిగింది. లయన్ ఇనుముల కృపాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ దీవి అజిత్‌కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ప్రతి పాఠశాలకు చేరాలని కోరారు. మొదటి ఉపజిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ 1.5లో భాగంగా కొత్త సభ్యులను క్లబ్‌లోకి ఆహ్వానించి సేవలను విస్తరించాలని సూచించారు. అనంతరం రెండవ ఉపజిల్లా గవర్నర్ లయన్ పుట్ట హరికిషన్ రెడ్డి కొత్త సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడిగా లయన్ ఆరేపల్లి శాంతికిరణ్, కార్యదర్శిగా శ్యాంసుందర్, కోశాధికారిగా మోర రవి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన అతిథి లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా మాట్లాడుతూ, లయన్స్ సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కువ మంది సభ్యులు చేరితే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయగలమని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సహాయాన్ని అందజేస్తోందని వివరించారు. లయన్స్ పర్మినెంట్ ప్రాజెక్టుల ద్వారా పేదలకు ఉచిత వైద్యసేవలు, మందులు అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులు, నోట్‌బుక్లు పంపిణీ చేశామన్నారు. గత 18 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్‌పర్తి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు అందుకున్నందుకు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రకాశం, జిల్లా కోశాధికారి చల్ల రఘునాథరెడ్డి, జిల్లా సేవా చీఫ్ మార్గం ప్రభాకర్, జిల్లా పిఆర్వో కళ్యాణపు రాజమౌళి, అదనపు ఖజాంచి రాంగోపాల్ రెడ్డి, క్లబ్ సభ్యులు పావుశెట్టి శ్రీధర్, నాగమల్ల సుదీర్, చెన్నూరి శ్రీనివాస్, చిలగాని మోహన్, గంగారపు రజనీకాంత్, గోనెల రాజేందర్, శ్రీకాంత్, నల్ల కిరణ్, బొల్లి శ్రీనివాస్, సుధాకర్, డాక్టర్ శేఖర్, నేదునూరు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి దిక్కెవరు, అధికారుల జాడేది

**- శాయంపేటలో కుంటుపడుతున్న అధికారుల పాలన - ఎక్కడి దుర్గంధం అక్కడే.! తూతూ మంత్రంగా పాలన**

**- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం..! చోద్యం చూస్తున్న అధికారులు - అధికారుల ఇస్తారాజ్యం దుర్గంధంలో గ్రామాలు టాప్**





**శాయంపేట ఆగస్టు 19 ప్రజా జ్యోతి :**
గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీల పాలన లేకపోవడంతో గ్రామాలు కుంటుపడ్డాయి, ఇప్పట్లో సర్పంచ్ల పాలన వచ్చేనా, గ్రామాలు బాగుపడేనా, సర్పంచుల స్థానాల్లో స్పెషలాఫీసర్లు నియమించినప్పటికీ గ్రామాలు ఎలాంటి అభివృద్ధి చెందలేదని స్పెషలాఫీసర్లు ఉన్న లేనట్టేనని గ్రామాలలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసిన రోడ్లు సరిగా లేక ఇటీవల కురుస్తున్న వర్షాలకు అడుగు బయట పెట్టాలంటే ప్రజలు జంకుతున్నారు. గ్రామాలలో ఏ కాలనీలో చూసినా రోడ్లు బురదమయంతో చెత్త చెదారం రోడ్డుకు ఇరువైపులా ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలు రోడ్లు దర్శనమిస్తున్నాయి, ఆ రోడ్లపై నడవలేని దుస్థితి నెలకొంది. ఎక్కడ చూసినా మురుకునీరు చెత్త కుప్పలతో దోమలు ఎక్కువ అవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు మండిపడుతున్నారు. సర్పంచులు,ఎంపీటీసీలు ఉంటే గ్రామ అభివృద్ధికి తోడ్పడి గ్రామపంచాయతీ నిధులతో ఏడాదికి ఒకసారి గ్రామాలలో ఉన్న వీధి రోడ్లను బాగు చేసేవారు. సర్పంచుల స్థానాలలో అధికారుల నియమించినప్పటికీ మాకేం పనిలే అంటూ కార్యాలయం కే పరిమితం అవుతున్నారే తప్ప కనీసం గ్రామాలలోని సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు అంటున్నారు. కనీసం గ్రామాలలో ఉన్న నాయకుల కూడా పట్టించుకోవడంలేదని చర్చించుకుంటున్నారు. కొందరు చోటా నాయకులు ప్రభుత్వం మాదేనంటూ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆస్తులకు గండి కొడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇష్టం వచ్చినట్టుగా గుట్టల నుండి మొరం ని తవ్వేస్తూ ఎక్కువ రేట్లకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారే తప్ప ఊరును బాగు చేద్దాం అనే ఆలోచన అధికారులకు, మరియు మేము గ్రామా లీడర్లం అని చెప్పుకొని తిరిగే నాయకులు కూడా ఊరును పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి అధికారులు గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా చూడాలని బురదమయంలో ఉన్న రోడ్లకు మొరం పోయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని వేడుకున్నారు.

# ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా

**కొడిమ్యాల,ఆగస్ట్ 9,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళ ఆకట్టుకున్నాయి. మండల విద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీఓ స్వరూప హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా బోధించటానికి వివిధ రకాల బోధన అభ్యాసన సామగ్రి తయారుచేసి ప్రదర్శించడంజరిగింది. కార్యక్రమానికిప్రధానోపాధ్యాయులువిజయేంద్ర, శ్రీనివాసరాజు,జ్యోత్సదేవిన్యాయనిర్ణేతలుగావ్యవహరించారు. బోధనోపకరణాల ప్రదర్శనలో ప్రతిభచూపిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం వారు జిల్లా స్థాయిలో పాల్గొంటారని ఎంఈఓ తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి**



**ఆత్మకూరు, ఆగష్టు 19 (ప్రజాజ్యోతి):**
స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని మండలాధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లె, అక్కంపేట గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షులు పొగుల సురేందర్, కూస కుమారస్వామి అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు చేసిన హామీలలో చాలా వరకు ఇంకా అమలు కాలేదని ప్రజలు కాంగ్రెస్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు ఇచ్చిన ఆర్థిక సహాయం హామీలు ఇంకా నెరవేరకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. ప్రజల సమస్యల కంటే పార్టీ లోపలి రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. గ్రామ, గ్రామాన బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులు, సంక్షేమ పథకాలు కనిపిస్తున్నా యన్నారు. రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కుంటామని శపథం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, బొళ్లబోయిన రవియాదవ్, సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు, రెండు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "ఆరోగ్యం కాపాడే ఔషధాలు కొనుగోలు ముందు జాగ్రత్తలు తప్పనిసరి!"



**గొల్లపల్లి, ఆగస్టు 19, 2025 (ప్రజా జ్యోతి):**ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే శక్తి ఔషధాల్లోనే ఉన్నప్పటికీ, వాటిని ఎక్కడి నుంచి, ఎలా కొనుగోలు చేస్తున్నామన్నది ఎంతో ముఖ్యమైన అంశం. సరైన మెడికల్ షాపుల నుండి మాత్రమే మందులు కొనుగోలు చేయడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు. లైసెన్సు ఉన్న మెడికల్ షాపులలోనే మందులు తీసుకోవాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రిస్క్రిప్షన్ మందులు కొనరాదు. ఔషధం ప్యాకేజింగ్‌ను జాగ్రత్తగా పరిశీలించి గడువు తేది, తయారీ సంస్థ పేరు, బ్యాచ్ నంబరు ఉన్నాయా చూడాలి. తెరిచి ఉన్న లేదా సగం వాడిన మందులను ఎప్పుడూ తీసుకోరాదు. ఎల్లప్పుడూ సీల్ చేసిన ప్యాకేజీలలో ఉన్న ఔషధాలను మాత్రమే కొనుగోలు చేయాలి. మందులు కొనుగోలు చేసిన తర్వాత బిల్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే సందర్భంలో కూడా ప్రభుత్వ అనుమతి పొందిన ఆన్‌లైన్ ఫార్మసీల ద్వారానే కొనాలి. అనుమానాస్పద మందులు లేదా నాణ్యతలేని ఔషధాలు గమనించిన వెంటనే సమీప డ్రగ్ కంట్రోల్ అధికారులకు తెలియజేయాలి. ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యం కలిగినది కాబట్టి, మందులు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి ఈ జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలి. జి. కొటేశ్వర్ రావుజాతీయ అధ్యక్షులు, డ్రగ్ కంట్రోల్ అధికారుల సంఘం